**<u>ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఏపి సిఆర్డీఏ)</u>**

**<u>కమిషనర్ వారి కార్యాలయము, లెనిన్ సెంటర్, విజయవాడ-520002.</u>**

**పత్రికా ప్రకటన**

**తేదీ: 15.10.2025**

**<u>విజయవంతంగా ముగిసిన WB & ADB బృందం 3 రోజుల అమరావతి పర్యటన</u>**

ప్రపంచ బ్యాంకు(WB) & ఆసియా అభివృద్ధి బ్యాంకు(ADB) బృందం సంయుక్తంగా అమరావతి అభివృద్ధి పురోగతిపై మూడవ సమీక్షా కార్యక్రమాన్ని అక్టోబర్ 13 నుండి 15, 2025 వరకు నిర్వహించింది. WB& ADB ఆర్థిక సహకారంతో అమలవుతున్న "Amaravati Sustainable Capital City Development Program" పురోగతిని సమీక్షించేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు బ్యాంకు బృందం తెలిపింది.

అక్టోబర్ 13న సిఆర్డిఏ కార్యాలయ గ్రౌండ్ ఫ్లోర్ ఆడిటోరియంలో బ్యాంకు బృందం ఈ కార్యక్రమంలో భాగంగా తొలి సమావేశం నిర్వహించింది. ఈ సదస్సు సిఆర్డిఏ కమిషనర్ కె. కన్నబాబు ఐఏఎస్ ఆధ్వర్యంలో జరిగింది. అడిషనల్ కమిషనర్ ఏ. భార్గవ తేజ ఐఏఎస్, CRDAలోని వివిధ విభాగాల అధిపతులు, ఏడీసిఎల్ సిబ్బంది, ప్రాజెక్ట్ మేనేజ్మెంట్ కన్సల్టెంట్స్(PgMC) బృందం, అలాగే WB & ADB ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. అదే రోజు బ్యాంకు బృందం అమరావతిలో ప్రారంభమైన CRDA ప్రధాన కార్యాలయాన్ని సైతం సందర్శించింది. తొలి రోజు విజయవాడలోని CRDA కార్యాలయంలో జరిగిన సమావేశంలో అమరావతి అభివృద్ధి ప్రాజెక్ట్ పురోగతి, ఐసిటి ప్లాట్‌ఫారమ్ అమలు, నిధుల వినియోగ ప్రణాళిక, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక వంటి అంశాలపై చర్చ జరిగింది. అనంతరం CRDA అధికారులతో పలు సాంకేతిక, థీమ్ ఆధారిత సమావేశాలు జరిగాయి. వీటిలో అమరావతి నగర ఆర్థిక వ్యూహం, త్రాగునీటి, మురుగునీటి సేవల అభివృద్ధి, మౌలిక వసతుల ఏర్పాటు వంటి అంశాలపై విస్తృత చర్చ జరిగింది.

సుస్థిర పర్యావరణ నిర్వహణ ప్రణాళిక(SEMP), అమరావతికి పెట్టుబడిదారులను ఆకర్షించే వ్యూహాలు, టెండర్ల ప్రక్రియ, కాంట్రాక్ట్ విధానం నిర్వహణలో అమలవుతున్న సంస్కరణలు, సిబ్బంది సామర్థ్య వృద్ధివంటి అంశాలపై సైతం బ్యాంకు బృందం అధికారులతో చర్చలు నిర్వహించింది. అలాగే అమరావతి మహిళలు, యువతకు నైపుణ్య శిక్షణ తదితర కార్యక్రమాల పురోగతిపై సమీక్షించిన బ్యాంకు బృందం పలు సూచనలు చేసింది. అనంతరం ఆర్థిక నిర్వహణపై బ్యాంకు బృందం సమావేశమైంది.

సమావేశంలో ఆడిట్ నివేదికలు, అకౌంటింగ్ ప్రక్రియ నిర్వహణ, ఆర్థిక పారదర్శకత బలోపేతానికి అవసరమైన చర్యలను బ్యాంకు బృందం చర్చించింది. రాజధాని నగరంలో నిర్మితమవుతున్న ప్రధాన రహదారులు, ల్యాండ్ పూలింగ్ విధానం అమలవుతున్న ప్రాంతాల్లో రహదారి భద్రతా చర్యలు, రహదారులలో జంక్షన్ డిజైన్ మార్గదర్శకాలు, అలాగే నగరంలో కనెక్టివిటీ పెంచేందుకు బస్ రాపిడ్ ట్రాన్సిట్(BRT) ప్రతిపాదనలపై చర్చ జరిగింది. అగ్నిప్రమాదాలు నివారించేందుకు ఏర్పాటు చేస్తున్న సదుపాయాల ఏర్పాటుపై చర్చలు జరిగాయి. ప్రాజెక్టులో భాగంగా, అమరావతి పట్టణ పాలన వ్యవస్థ(Urban Governance Framework), యునిఫైడ్ మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ (UMTA) ప్రతిపాదనలపై బ్యాంకు బృందం CRDA అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమం ద్వారా బ్యాంకు బృందం.. సిఆర్డిఏ, ఏడీసిఎల్ అధికారులకు అమరావతి అభివృద్ధి ప్రాజెక్టు మిషన్ తర్వాతి పురోగతి, తదుపరి దశ కార్యాచరణకు సంబంధించి పలు సూచనలు చేశారు. చర్చల్లో ఆర్థిక వ్యవస్థ బలోపేతం, సుస్థిర మౌలిక వసతుల అభివృద్ధి, సంస్థాగత సామర్థ్య వృద్ధి, పారదర్శక పాలన వంటి అంశాలు ప్రధానంగాగా చర్చించబడ్డాయి.

ఈ కార్యక్రమం ద్వారా నిర్వహించిన సమావేశాల ద్వారా సిఆర్డిఏ..అమరావతిని సుస్థిరమైన, సమగ్ర, ప్రపంచ స్థాయి ప్రజారాజధానిగా అభివృద్ధి చేయాలనే తన కార్యాచరణ, ప్రణాళికను బ్యాంకు బృందానికి విశదీకరించింది. అంతర్జాతీయ సంస్థల మార్గదర్శకత్వంలో.. సిఆర్డిఏ రాష్ట్ర ప్రజలకు బలమైన మౌలిక వసతులు, పారదర్శక పరిపాలన, మెరుగైన జీవన ప్రమాణాలు అందించే దిశగా ప్రజారాజధాని అమరావతి అభివృద్ధికి  కృషి చేస్తోందని స్పష్టం చేసింది.

**కమిషనర్ కార్యాలయం,**

**ఏపి సిఆర్డిఏ.**

ఈనాడు
epaper.eenadu.net

# అమరావతి అభివృద్ధి ప్రణాళికలపై సమీక్ష

**ఈనాడు - అమరావతి:** రాజధాని అమరావతిలో వివిధ అభివృద్ధి ప్రణాళికలపై ప్రపంచ బ్యాంకు, ఏడీబీ (ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు) బృందం సమీక్షించింది. ఇంప్లిమెంటేషన్ సపోర్ట్, రివ్యూ మిషన్ మూడో సమావేశం బుధవారం ముగిసింది. ఈనెల 13న మూడు రోజుల ఉమ్మడి సమావేశం ప్రారంభమైంది. ఈ సందర్భంగా రెండు బ్యాంకుల బృందం సీఆర్డీఏ, ఏడీసీఎల్ అధికారులతో విజయవాడలోని సీఆర్డీఏ కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ బృందం అమరావతిలోని సీఆర్డీఏ ప్రాజెక్టు కార్యాలయాన్ని కూడా సందర్శించారు. గత రెండు సమావేశాల్లోని లక్ష్యాలు, అమలు తీరు గురించి బృందానికి వివరించారు. నగర ఆర్థిక వ్యూహం. . ఇందుకు అమలు చేయాల్సిన ప్రణాళిక, తాగునీరు, మురుగునీరు సేవల టారిఫ్ విధానం, కార్పొరేట్ యుటిలిటీ వ్యవస్థ ఏర్పాటుపై అధికారులకు బ్యాంకుల బృందం దిశానిర్దేశం చేసింది. పర్యావరణ నిర్వహణ ప్రణాళిక, ఆడిట్ నివేదికలు, తదితర అంశాలపై చర్చ సాగింది. అమరావతిలోని నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని కూడా ప్రపంచబ్యాంకు, ఏడీబీ బృందం సందర్శించింది. ఈ సందర్భంగా నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలపై సమీక్ష జరిగింది. రహదారి భద్రత, బీఆర్డీఎస్, అగ్నిమాపక, తదితర అంశాల్లో అమలుచేయాల్సిన వ్యూహాలపై చర్చించారు. అమరావతిలో ప్రతిపాదిన యూనిఫైడ్ మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్టు అథారిటీని పకడ్బందీగా నిర్మించాల్సిన అవసరం, అర్బన్ ప్లానింగ్, రవాణా నిర్వహణ మధ్య సమన్వయం కోసం చేపట్టాల్సిన చర్యల గురించి ప్రతినిధి బృందం వివరించింది. కమిషనర్ కన్నబాబు, అదనపు కమిషనర్ భార్గవతేజ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రపంచ బ్యాంకు ప్రతినిధి

Date : 16/10/2025 EditionName : ANDHRA PRADESH PageNo :